


ప్లాటు దొరకని విక్రమార్కుడు తిరిగి చెట్టెక్కి శవాన్ని దించి భుజాన వేసుకొని మౌనంగా నడవసాగాడు— జేబులో పెన్ను వుందో లేదో చూసుకుంటూ అది చూసిన భేతాళుడు పకపకా నవ్వి 'ఓ రాజా! ఎన్ని కథలు చెప్పినా నువ్వు రోజూ పని కట్టుకుని నన్ను మోస్తున్నావంటే, నువ్వేదో మంచి కథ వ్రాసి బహుమతి పొందాలని ఆశిస్తున్నావని నా క ని పి స్తు న్నా ది పోనీ ఈమారు ఎన్నికల కథ చెప్తాను శ్రమపడి రాసి ఏ పత్రికకైనా పంపు ప్రైజు రాకపోయినా మామూలు పా రి తో షి కం గ్యారంటీ!' అంటూ గొంతు సవరించుకున్నాడు

*   *   *

రామునాయుడు మంత్రాగారంలో గోద్రేజ్ సోఫాలో సుఖాసీనుడై ఉన్నాడు అయినా అంపశయ్యమీద కూర్చున్నట్లు బాధ పడుతున్నాడు అతని కళ్లు చింత నిప్పుల్లా మండుతున్నాయి అతని గుండె కమ్మరి కొలిమిలా భగభగ మండుతున్నాది అతని శరీరం కుమ్మరి ఆవంలా కాలిపోతున్నాది

''అయితే ఈ ఎన్నికల్లో నేనూ నా పార్టీ ఓడిపోతాం—అంటావు''

అప్పలనరసయ్య వణికిపోతూ నిల్చున్నాడు అతని ఒళ్లు చమటలు పోసింది అతనిగుండె గుబగుబలాడింది అతని కళ్లలో నీళ్లు తిరిగాయి

''అసలు మాట చెప్పక మూగవోయిన పీనుగలా ఏమిటా చూపు? అంత మాటనడానికి నీకు నోరెలాగొచ్చింది?''

''నేను అనడంలేదు దొరా! అది ఊరి వాళ్లు అంటున్న మాట తమకి తెలియజేయడం నాధర్మం మీ ఉప్పుతింటున్నాను''

''ఎవరయ్యా ఆ అనేది? ఆ మాటకొస్తే నా ఉప్పు తినంది ఎవరు? రాజకీయాల్లో రామునాయుడు ఓడిపోవడమా? నాకు కోపం తెప్పించకు నీవు పోయి నీ పని చూ, కో' అన్నాడు రామునాయుడు

''అయ్యా! మీకు కోపం తెప్పిస్తే మన్నించాలి విన్న సంగతి మనవి చేసాను, తమరు జాగ్రత్త పడతారని''

''మరి మన ఊరి వారికి నామీద విశ్వాసం లేదంటావా? ఇంత కాలంగా నాకు ఓటు చేస్తున్నారే! ఈనాడు ఎదురు తిరుగుతారంటావా?''

అప్పలనరసయ్య సెలవు తీసుకున్నాడు.

రామునాయుడు ఆరిపోయిన చుట్టను నేలకేసి కొట్టి మరొకటి వెలిగించాడు.

పంచాయితీ ఎలక్షన్లు వచ్చాయనేసరికి ఊళ్లో పెద్ద సంచలనం మొదలైంది, ఎవరి నోట విన్నా ఎన్నికల చర్చలే. ఇదివరకు ప్రజల్లో ఇంత చైతన్యం లేదు. రాజకీయాల్లో చేయి తిరిగిన రామునాయుడు గత

మూడు ఎన్నికలలోనూ నెగ్గి పంచాయితీ బోర్డు ప్రెశిడెంటు పదవిని ఉంటిపెట్టుకొని వున్నాడు మొదటి రెండు పర్యాయాలు నిర్విరోధంగానే వచ్చాడు. మూడో మారు బుద్ధిబలం, అంగబలం, అర్థబలం బాగా వాడవలసి వచ్చింది అందుకు కారణం ఒకనాటి రాజకీయ గురువైన రంగనాథం రంగంలో దూకడమే రంగనాథం బుద్ధికి బృహస్పతి మాయలకు శకుని రామునాయుడి చేత రంగ ప్రవేశం చేయించింది అతనే ఆ విశ్వాసంతో రామునాయుడు అతని చిన్నా పెద్దా కోరికలు తీర్చుతూ వచ్చాడు రంగనాథానికి అంతకంతకు దాహం ఎక్కువైంది రాముడునాయుడికి రాజకీయ అనుభవం ఎక్కువైంది ఇద్దరు బద్ధవిరోధులయ్యారు ఇద్దరిమధ్యా పోటీ

డబ్బుకి దాసోహం అంటుంది లోకం – రొట్టెముక్క పడేస్తే కుక్క విశ్వాసంతో తోక ఆడిస్తుంది రామునాయుడు డబ్బు విరజిమ్మాడు– ఓట్లు ఏరుకున్నాడు

రంగనాథం నక్కజిత్తులు పనిచేయలేదు చిత్తుగా ఓడిపోయాడు ఫలితాలు తెలియగానే రంగనాథం తారున చచ్చాడు 'ఉన్నదంతా ఎన్నికలక్రింద ఖర్చు చేసాడు– రేపటి నుంచి తిరుపమెత్తుకోవాలి– అదే బెంగతో చచ్చాడు' అనుకున్నారు జనాలు తన నెదిరించినందుకు తగిన శాస్తి జరిగింది అనుకున్నాడు రామునాయుడు

చుట్టను నాలుగు దమ్ములు లాగిన తరువాత ఈ లోకంలో పడ్డాడు రాము నాయుడు

# భేతాళుడు చెప్పిన...

రంగనాథం వంటి వాడినే ఓడించగల సమర్థుడు తను– మరి వెంగళరెడ్డి ఒక లెఖ్ఖా ??

'పిరికి వెధవ! ప్రజావాఖ్యంట!' అప్పల నరసయ్యమీద కోపం వచ్చింది చుట్ట పూర్తిగా కాలిపోయిన తరువాత శాంత పడ్డాడు తిరిగి ఆలోచనలు..

వెంగళరెడ్డి గెలుస్తాడు అని ప్రజలు అనుకోవడానికి గల కారణం ఏమటి? తను ఓడిపోతాను అని అమకోవడానికి గల హేతువు ఏమిటి?

ఊరిలో పది శాతం రెడ్లున్నారు
ఊరిలో నలభై శాతం నాయుళ్లున్నారు
వెంగళరెడ్డికున్న ఆస్తిపాస్తులేపాటి?
రెడికున్న పలుకుబడి ఏపాటి?
తన వయసులో సగంలేదు వాడి వయసు
వాడికి వున్నదేమిటి? చదువు రాజకీయాలకు చదువుకు ముడా?

వెంగళరెడ్డి తనకు ప్రత్యర్థిగా నామినేషను వేసాడని తెలిసిననాడు రామునాయుడికి ఆశ్చర్యం వేసింది

ఆశ్చర్యం నుంచి తేరుకొని విచారపడ్డాడు
విచారంనుంచి తేరుకొని జాలిపడాడు

పిల్లకాకికేంతెలుసు ఉండేలు దెబ్బ! వీడికి రాజకీయాలా అని ఆశ్చర్యం! పిల్లాపాపలతో సుఖంగా బ్రతకాలని లేదా అని విచారం ఇల్లు గుల్ల ఔతే రంగనాథానికి పట్టిన గతే ఔతుందనే జాలి

నోటిలో చుట్ట రైలింజనులా పొగను వదులుతున్నాది ఆలోచనలు

తన పార్టీ వారు ఉదయం సాయంత్రం బహిరంగసభలు ఏర్పాటు చేస్తున్నారు ప్రజలను ఆకట్టుకోవడానికి సినిమా తారలను తెప్పించారు బుర్రకథలు చెప్పిస్తున్నారు. మంత్రులు ప్రచార రంగంలో దూకారు. నినాదాలతో గోడలు నింపేసారు పిల్లకాయలను పోగుచేసి రామునాయుడి పార్టీకే ఓటు అంటూ ప్రచారం చేయిస్తున్నారు కాపుసారా పంచుతున్నారు నోట్లుసరేసరి మరింత బహుళ ప్రచారం చేయిస్తున్నారే!

వెంగళరెడ్డి ప్రచారం ఎలాగుంది? అసలు ప్రచారం అంటూ జరుగుతున్నదా? మరి అతను ఎలా గెలుస్తాడు?

అప్పలనరసయ్య ఈ ప్రజా వాఖ్యం ఎలా తెలుసుకున్నాడు? నోటు ఇవ్వని వాడికి ఓటు వేస్తారా ఈ దేశం ప్రజలు? కడుపారా సారా పోయించకపోతే బూతుకి వస్తారా? అప్పల నరసయ్య తాగిన మైకంలో పేలి వుంటాడు.

* * *

అనుమానం పెనుభూతం!

అప్పలనరసయ్య అపశకునం పలుకులతో కలత చెందాడు ఎన్ని గ్లాసుల సారా తాగినా ఆ రాత్రి నిద్ర రాలేదు ఏమో? ఏపుట్టలో ఏ పాముందో? ప్రజలు తనమీద కక్ష కట్టారా? అప్పలనరసయ్య తాగినా నోటికి వచ్చినట్లు వాగడు

తెల్లవారగానే తన పార్టీ పెద్దలను పిలిపించాడు మంత్రాగారంలో మందీ మార్బలం చేరింది చుట్టలు – సిగిరేటు వెలిగాయి గ్లాసులు ఖాళీ అయ్యాయి

"అప్పలనరసయ్య ఏమంటున్నాడో విన్నారా?"


"... . ..."


"ఏం జవాబు చెప్పరేం? వాడన్నదాంట్లో నిజం వుందా?"

సింహాద్రప్పడికి నాయుడి దగ్గర చనువు. అతను రాజైతే ఇతను మంత్రి

"పోలింగు పూర్తయి ఓట్లు లెఖ్ఖింపు అయ్యేవరకు జయాపజయాలు ఎలా తెలుస్తాయి?" అన్నాడు అప్పుడు

"ఆ సంగతి నువ్వే చెప్పాలా? గాలెటు వుందో ఉజ్జాయింపుగా తెలియదా? అసలు వెంగళరెడ్డి గెలుస్తాడు అనుకోవడానికి ఆధారాలు ఏంటి?"






## భేతాళుడు చెప్పిన...

"ప్రజలు! ఎన్నికలంటే ప్రజల కోర్టు తీర్పు."

"అప్పుడూ! ఆ చెప్పేదేంటో తిన్నగా చెప్పు. అసలు నేను ఓడిపోతాననడానికి కారణం ఏంటి?"

"దొరా! ఆమాట నేననడంలేదు. మన వాళ్ళు ప్రజలనోట వింటున్నమాట. అందులో ఎంత నిజం వుందో మీకెంత తెలుసో మాకూ అంతే తెలుసు."

"ఔను దొరా! మన పార్టీ ఓడిపోతుందని చాలామంది అనుకుంటున్న మాట" అంటూ వంత పాడేడు మాదిగి మంగయ్య.

"మీరు చూస్తూ వూరుకున్నారా? చచ్చి పన్నాసుల్లారా అలాంటి వార్ని ఏ చింత చెట్టుకో కట్టి చితకబాదేయలేక పోయారా? లేదా గుట్టుచప్పుడు కాకుండా నాగావళిలో తోసేయలేకపోయారా? ప్రాణాలకు భయ పడ్డారా?"

"దొరా! రోజులు మారాయి. అంతపని చేస్తే మనకు ఓట్లు పడతాయా?"

"వెంగళరెడ్డి గెలుస్తాడా? అతడెంత ఖర్చు చేసాడు?"

"అతడా?— రొండి నుంచి రాగి పైసా రాల్చలేదు."

"మరెలా గెలుస్తాడోయ్?"

"దొరా! కోపగించుకోనంటే మనవి చేస్తాను" అన్నాడు సింహాద్రి

"చల్లకొచ్చి ముంత దాచడం దేనికి?"

"దొరా! అతను మీటింగులు పెట్టని మాట; నినాదాలు చేయించనిమాట, సంచుల మూతులు విప్పని మాట నిజం. అయితే అతడు ప్రజా హృదయం దోచుకుందికి ఒక కొత్త ప్రయోగం చేసాడు."

"ఏమిటీ?"

"దొరా! ప్రతీ ఓటరుకి ఒక ఉత్తరం రాసాడు, తనను తన పార్టీని బలపరచమని."

"ఉత్తరమా? మనం అచ్చేయించి పంచిన కాగితాలకంటే గొప్పదా?"

"పంతులూ! చదవయ్యా" అన్నాడు సింహాద్రి.

"ఓటరు మహాశయా! రెడ్డి మీకు కొత్త వాడు, ఎలక్షన్ల అనుభవం లేదు. నాయుడు గారు పన్నెండేళ్ళుగా మన పంచాయితీకి ప్రెశిడెంటు, ఇంత కాలంగా మీరు అతనికి

ఓటు వేసి ఏం పోగొట్టుకున్నారో చెప్తాను.

పన్నెండేళ్లలో ఇంటి పన్నులు పెరిగాయి. వృత్తులమీద పన్నులు మొదలయ్యాయి. ఏడాది ఏడాది పన్నులు పెరుగుతున్నాయి పన్నులు వేయడం నేరం కాదు. పంచాయితీ చేయవలసిన పనులున్నాయి. వాటికి వనరులు కావాలి కానీ మీరిచ్చిన పన్నులతో ఏం పనులు జరుగుతున్నాయి? రోడ్లు పడ్డాయా? చెరువులు తవ్వించారా? స్కూలు బిల్డింగు ఉందా? గ్రంథాలయం ఉందా? వీధి దీపాలున్నాయా? ఆసుపత్రిలో మందులున్నాయా? ఈ పన్నెండేళ్లలోను ఊరు ఏం అభివృద్ధి చెందింది? క్షమించండి. ఊరు అభివృద్ధి చెందింది! ఎక్కడ? కాగితాలమీద మీరిచ్చిన డబ్బుతో నాయుడు కోటికి పడగలెత్తాడు. మీరు, మీ కుటుంబాలు చితికిపోయాయి. గత పన్నెండు సంవత్సరాలలో మీకు మేలు జరిగిందంటే మీరు తప్పక నాయుడినే గెలిపించండి. ఓటు మీపాలిట శాపం కారాదు.''

పంతులు చదివిన ఉత్తరం నాయుడికిచ్చాడు.

''అయ్యా! ఈ ఉత్తరం ప్రతీ ఒక్కరు అందుకున్నారు. చదువు రానివారు చదువొచ్చినవారిచేత చదివించుకున్నారు. కళ్లు తెరుచుకున్నారు.''

*　　*　　*

ఈ ఎలక్షనులో తను గెలవాలి— రెడ్డి ఓడాలి! అనుకున్నాడు నాయుడు.

ఎలాగ?

ప్రజలందరు తనకు ఎదురు తిరిగితే అది సాధ్యమా?

రాజకీయాల్లో సాధ్యంకానిది ఉంటుందా?

నాయుడా తీవ్రంగా ఆలోచించినందుకు నిదర్శనంగా నాలుగు చుట్టలు కాలి నుసి అయ్యాయి.

ఓడిపోతే పదవి పోతుంది. అయినా విచారం లేదు. కాని వెంగళరెడ్డి అధికారంలోకివస్తే...?

గ్రంథాలయం బయట పడుతుంది. ఆసుపత్రి మందుల కొనుగోలు బయటకొస్తుంది. చెరువుల నిర్మాణం బట్టబయలు అవుతుంది! స్కూలు బిల్డింగు విషయం తేలిపోతుంది. రోడ్లూ దీపాలు కళ్లముందుంటాయి. అంటే రెడ్డి వాటిని వేయిస్తాడని కాదు. ఆ గ్రాంటుల్లో తను చేసిన అవకతవకల ఫైళ్లు బయటకొస్తాయి. ఇటు

## ఆక్సిజను!

పైకి వెళ్ళిన కొద్దీ
క్రిందికి దిగిన కొద్దీ
క్షీణిస్తుంటుంది
ఆక్సిజను!
మనిషిలోనూ
　　అదేపోలికగా
క్షయిస్తుంటుంది
　　సౌజన్యం!!

ప్రజల సొమ్ము అటు ప్రభుత్వ గ్రాంటులు స్వాహా చేసినట్టు తేలిపోతుంది. అప్పుడు...?

జైలు... పరువుమాట ఏం కావాలి?

ఆ రాత్రి రామునాయుడికి నిద్ర దూరమైంది.

మరునాడుదయాన్నే కొడుకు నొక్కడినే మంత్రాగారంలోనికి పిలిపించాడు.

''బాబూ! ఈ ఎన్నికల్లో మనం ఓడిపోవడం ఖాయం.''

''నాన్నా! మీరేమంటున్నారు?'' ఆశ్చర్యపోయాడు సోమునాయుడు.

''వెంగళరెడ్డి మన వూరి వారికి మందు పెట్టి మచ్చిక చేసుకున్నాడు''

''మనం ఇస్తున్న 'మందు' కన్నా మత్తైనదా?''

''వేళాకోళంకాదు. అతడు వాళ్ళ మనసులకు మందు పెట్టాడు. ఈపది పన్నెండేళ్లూ నేను ప్రజా ధనం దోచుకుంటున్నానట ... ప్రభుత్వ ధనం తింటున్నానట. ఇప్పుడు ప్రజలు ఎదురు తిరిగారు''

''నాన్నా! నాయకులు ఈ దేశంలో డబ్బు తినడం కొత్తా? ప్రజలు తెలుసుకున్నా పట్టించుకోరు''

''కాదు బాబు! వెంగళరెడ్డి తెలివిగా ప్రచారం చేశాడు. ఓడిపోతే ఏమౌతుందో తెలుసా?''

''తెలియకేం? ఇంతవరకు లక్ష రూపాయలు ఖర్చు అయ్యాయి. గెలవకుంటే ఆ డబ్బు గోవిందా!''

''బాబూ! లక్ష కాదు మరో రెండు లక్షలు పోయినా బాధ లేదు. ఓడిపోతే మన పరువు పోతుంది. నేను డబ్బు తిన్న కేసులు బయట కొస్తాయి. నేను జైలు కెళ్తాను. మన ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. మీరు దిక్కులేని వారౌతారు''

''నాన్నా!''

''ఇంతటి అవమానం కన్నా మరణం మేలు.''

''నాన్నా! అలా జరగడానికి వీలు లేదు. మనం గెలవాలి!''

''అది సాధ్యమా?''

''మరో రెండు లక్షలు ఖర్చు చేద్దాం. ప్రతీ ఓటర్ని కొనేద్దాం''


''డబ్బుతో కుదిరేదే అయితే నేను బాధ పడతానా?''

''పోనీ రెడ్డిని చంపివేస్తే?''


''అది మంచి మార్గం కాదు. హత్యా అభియోగం నుంచి బయటపడడం తేలికైనా, ప్రజల దృష్టిలో మనం నిలవలేం.''

''బాగుంది. మరి గెలిచే అవకాశం ఎలా?''

''బాబూ! దీనికి ఒకే ఒక్క మార్గం



16 ఏండ్ల వయస్సునకు పైబడినవారు
అధికపక్షము
ఒకే సంవత్సరములో
ఆంగ్లములో
సంభాషించుటకును,
పరిచయముచేసికొనుటకును
తపాలా ద్వారా విశ్రాంతి సమయములో
ప్రారంభమునుండి కాని - లక్ష్యలక్షణ పరిశోధన పద్ధతిలోకాని
ఇంగ్లీషు
నేర్చుకొనవచ్చును.
కునను ఏది చేసినను నలుగురు నాలుగు విధములుగా మాట్లాడెదరు — అపహసింతురు. లోటులు కాతురు. ఈ నలుగురు సంఘమునందు విష సర్పము — పిచ్చికుక్కలకన్నా భయంకరులు. కుక్కలు మొరిగినను ఒంటెలపై వర్తకులు తమ దారిన తాము పోవుదురు. (ఆంగ్ల సామెత) ఆ నల్గురి మాటలను ఏవారు శిక్షించకుము. ప్రగతికి వేయూత నిచ్చుటకు వేచియున్నది విద్య.
G. SHANMUGASUNDARAM
వాయిదా పద్ధతిలో ప్రతి మాసము జీతము చెల్లించి, మాసమునకు నాలుగు సార్లు పాఠ్య భాగములను పొందవచ్చును. లేదా విశిష్టమైన — అసమానమైన ఆంగ్లభాషా పాఠ్య భాగము లన్నింటిని ఒకేసారి నేరుగా వచ్చి లేదా రిజిస్టర్డు పోస్టుపార్శలు ద్వారా ఒక మొత్తముగా లేదా భాగ భాగములుగా పొందవచ్చును. ఈ విధముగా చేయువారు కూడ తపాలా ద్వారా చదువు విద్యార్థులుగానే భావింపబడెదరు.
INDIAN INSTITUTE OF ENGLISH STUDIES
భారతీయ ఆంగ్లభాషా బోధకసంస్థ
ప్లాట్ నెం. 76, భాస్కర్ కాలనీ,
విరుగంబాకం, మదరాసు 600 092
Dogs may bark but Caravan passes on



పూర్తి వివరములు గల పుస్తకమునకు (Prospectus రూ 3/-) పైనివ్వబడిన వలా. సమునకు వెంటనే మనియార్డరు చేయవలెను

అశేష ప్రజల
విశేష ఆదరాభిమానాలు పొంది
24 సం॥లు పూర్తిచేసుకొని
సిల్వర్ జూబ్లీకై పరుగులు తీస్తున్న
జెమిని పండ్లపొడి
వివిధ సైజులలో లభించును




గట్టి చిగుళ్ళకు,
తెల్లని
మెరిసే పండ్లకు,
నోటి దుర్వాసన
పోగొట్టుటకు
సాటిలేని
మేటి పండ్లపొడి
జెమిని
భారతదేశంలో
ప్రప్రథమంగా
ప్రవేశపెట్టబడిన
నురుగవచ్చు పండ్లపొడి
జెమిని పెప్పరమెంట్
లవంగ నూనెల
అపూర్వ సమ్మేళనం.
తయారుచేయువారు Ph. 096-209 RESI: 877
జెమిని కెమికల్ ప్రొడక్ట్సు
పోస్టు బా.నెం.7, మచిలీపట్నం-521 001 (ఆ.ప్ర.)

## భేతాళుడు చెప్పిన...

ఉంది. ప్రజల హృదయంలో చోటు చేసుకోవాలంటే మనం కొంత త్యాగం చేయాలి"

"త్యాగం !? ఉన్న ఆస్తిని వదులుకొని కాషాయగుడ్డలు కట్టుకోవాలా ? ఆస్తులే అక్కరలేదనుకుంటే ఈ పదవులెందుకు ?"

"మనిషి మనుగడకు పరువు ప్రతిష్ఠలకు ధనం ప్రధానం ధనాన్ని త్యాగం చెయ్యడం కన్నా ప్రాణాన్ని త్యాగం చేయడం శ్రేయస్కరం"

"ప్రాణమే అక్కరలేదనుకున్నప్పుడు డబ్బు ఎందుకు ? ఇంతకూ చేయవలసిన త్యాగం ఏమిటి ?"

"బాబూ ! విశ్వల మనస్సుతో విను. నన్ను అపార్థం చేసుకోకు. నేను పండిపోయిన పండు లాంటి వాడిని. నేడో రేపో రాలిపోతాను. ఈ ఎన్నికల్లో గెలిచిన తరువాత నువ్వే ప్రెశిడెంటు అవుతావు. అయితే గెలవడమే ఒక్క సమస్య."

"నాన్నా ! ఉపోద్ఘాతం అక్కరలేదు. నేరుగా చెప్పు."

రామునాయుడు గది నాలుగు మూలలా చూసాడు బయటకు తన మాటలు వినిపించడం కల్ల. అయినా ముందు జాగ్రత్తకు కొడుకు చెవిలో చెప్పాడు...

"నాన్నా !"

"బాబూ ! నన్ను అపార్థం చేసుకోవద్దని ముందే చెప్పాను. నేను నీ తండ్రిని. నీ మంచి కోరుతాను అది మరిచిపోకు."

తమ పదవులు నిలవాలంటే తన భార్య రాజ్యలక్ష్మిని చంపి ఆ నేరం రెడ్డి మీద వేయాలా ? ఇదా త్యాగం ! సోమునాయుడి తల తిరిగింది. ఆలోచించాడు. కొడుకు జవాబుకోసం రామునాయుడు ఊపిరి బిగపెట్టి నిలుచున్నాడు. "నాన్నా ! మీరు సరిగ్గానే యోచించారు. మీ మాట నాకు శిరోధార్యం."

"శెభాష్ ! నీవు నా కొడుకువనిపించుకున్నావు."

ఆ సాయంత్రం మునిమాపువేళ రాజ్యలక్ష్మి చీనీ చీనాంబరాలు కట్టుకుంది. అమ్మతల్లి గుడికి బయలుదేరడానికి సిద్ధంగా ఉంది. దేముడూ దయ్యాల మీద నమ్మకం లేని భర్త మామలు తనను గుడికి తీసుకు వెళ్తున్నారంటే ఆశ్చర్యపోయింది.

"బాబూ !" ఆలశ్యం ఎందుకు అన్నట్లు చూసాడు కొడుకు వంక సోమునాయుడు.

"రాజ్యం! ఈ ఎన్నికల్లో మనం ఓడిపోతే వెంగళరెడ్డి మన మీద దెబ్బ తీస్తాడు. మా నాన్న గతంలో ప్రజాధనం ఎలా దోచుకున్నది ఋజువులతో సహా బయట పెడతాడు అప్పుడు నాన్నకు జైలుశిక్ష, మన ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అలా జరగకుండా మన పక్షమే గెలవాలని అమ్మ వారికి మొక్కుకో" సోమునాయుడు భార్యతో అన్నాడు.

"మనం ఎందుకు ఓడిపోతాం. అమ్మతల్లి దయగలది మనమే గెలుస్తాం" అంది రాజ్యలక్ష్మి.

సోమునాయుడికళ్ళు చింతనిప్పులయ్యాయి అతనికి మంచి చెడుల విచక్షణ తెలియలేదు. చేతిలో కర్ర మీదకు లేచింది.

"ఏమండీ !" అంది భయంగా రాజ్యలక్ష్మి.

"మనం గెలవాలంటే కొంచెం త్యాగం చెయ్యాలి" సోమునాయుడు మాట పూర్తి కాకుండానే అతని చేతుల్లోని కర్ర తపీమని బుర్ర మీద పడింది.

"అబ్బా !"

ఈ కంఠం రాజ్యలక్ష్మిది కాదు. రాముునాయుడు నేల కూలాడు. అదే కర్రతో మరి నాలుగు పోట్లు వేసాడు తండ్రి తల మీద రాజ్యలక్ష్మి బెదిరిపోయింది.

* * *

అమ్మతల్లి గుడికి వెళ్లే దారిలో చింత తోపులో రామునాయుడిని వెంగళరెడ్డి మనుషులు నిర్మమకారంగా హత్య చేసారన్న వార్త వూరంతా ప్రాకింది. రాత్రికి రాత్రే సోమునాయుడు సభలు ఏర్పాటుచేసి ఈ హత్య వెంగళరెడ్డి చేయించిందే అని ఏడుస్తూ చెప్పాడు ఆ తరువాత ఇరవైనాలుగు గంటల తరువాత జరిగిన ఎన్నికల్లో రాము నాయుడు పక్షంవాళ్ళు గెలిచారు. వెంగళరెడ్డి పోటీ చేసిన సీటు ఎన్నిక రామునాయుడి చావువల్ల వాయిదా పడింది.

* * *

"రాజా! నాయుడు రాజ్యలక్ష్మిని చంపించాలని పథకం వేస్తాడు. అయితే సోము నాయుడు తండ్రినే ఎందుకు హత్యచేసాడు? కన్న తండ్రిమీద అభిమానం లేదా? ఈ ప్రశ్నలకు జవాబు తెలిసీ చెప్పకపోయావో నీ




ఆంధ్రపత్రిక
రుధిరోద్గారి
సంవత్సరాది సంచికకు
రచయితలు/రచయిత్రులు తమ రచనలను
**31–12–1982** తేదీలోపుగా
పంపకోరుచున్నాము.
—సంపాదకుడు

నవంబరు 1 నుండి క్లాసులు ప్రారంభమగును.
**1983 ఫిబ్రవరి 26, 27 తేదీలలో**
6 వ తరగతి పరీక్షలు జరుగును
సైనిక స్కూలు
కోరుకొండ (ఏ. పి.)

★ బాలుర వయస్సు 1983 జూలై 1వ తేదీనాటికి 10–12 సంవత్సరముల మధ్య నుండవలెను. డిఫెన్సులోని ఎక్సు సర్వీసు ఉద్యోగుల, సర్వీసు ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులములవారికి ప్రత్యేక రిజర్వేషనులు కలవు
★ కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించి చక్కటి హాస్టల్స్ వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారతదేశము నందలి ప్రథమ సంస్థ.

స్థాపితము : 1962 ఫోన్ : 22083



శ్రీ విద్యా విహార్
(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)
లలితానంద నగర్, రింగ్ రోడ్, గుంటూరు - 522006.
బ్రాంచి : దాసరివారి వీధి, (కనకదుర్గా టాకీస్ ఎదురు వీధి)
విజయవాడ—2.

ప్రతి సంవత్సరం అత్యుత్తమ ఫలితాలకు సైనిక స్కూలులో చదువు వందలాది మా విద్యార్థులే మీకు నిదర్శనము.
ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో
నర్సరీ నుండి 10వ తరగతి వరకు క్లాసులు గలవు

★ P. E. T. లు, హాస్టలు వార్డెనులు కావలెను.

ఆంధ్రపత్రిక దినపత్రికలో
అడవాళ్లకి అన్నీ ఆకర్షణలే వెలువడుతున్నాయి!

హేండ్‌లూం హౌస్ వారి
20%
ప్రత్యేక రిబేటు
దసరాసందర్భంగా
15-10-82 నుండి 26-10-82 వరకు
ఇప్పుడే వచ్చిన స్టాకుల నుంచి ఎన్నో రకాల వస్త్రాలను ఎన్నుకోండి
* సిల్కు మరియు సిల్కుచీరలు : బనారస్, కంజీపురం, ధర్మవరం, అరణి, పోచంపల్లి మరియు అన్ని ప్రాంతాలనుంచి ప్రింటెడ్ సిల్కుచీరలు
* కాటన్‌చీరలు: బనారస్, బెంగాలు, కోయంబత్తూరు, పోచంపల్లి, గుంటూరు, వెంకటగిరి మరియు గద్వాలు అన్ని ప్రాంతాల నుంచి ప్రింటెడ్ కాటన్ చీరలు.
* ఫర్నిషింగ్స్, దుప్పట్లు, తివాసీలు.
* కాటన్ డ్రెస్ మెటీరియల్.
* ధోవతులు మరియు తువాళ్ళు
* రెడీమేడ్ వస్త్రాలు, పెద్దలకు, పిల్లలకు
* ఉన్ని తివాసీలు.
హేండ్‌లూం హౌస్
(సంపూర్ణ ఎర్ కండిషన్డ్)
మాజాని పోమప్ప భవనం గాంధీ భవనం ప్రక్కన
ముక్రంజాహిరోడ్డు నాంపల్లి, హైద్రాబాద్. ఫోన్: 50252
షోరూము తెరచియుండు వేళలు
ఉ॥ 10 గం॥ నుంచి సా॥ 8 వరకు ఆదివారం శెలవు

## భేతాళుడు చెప్పిన...

తల వెయ్యి వ్రక్కలై పోతుంది" అన్నాడు శవంలోని బేతాళుడు.

"రామునాయుడి అంచనా తప్పుకాదు. వెంగళరెడ్డి చేసిన ప్రచారం వలన ఓటమి తప్పనిసరి అవుతుంది. ఓడిపోతే పరువు ప్రతిష్టలు పోవడంతోపాటు జైలు శిక్ష పడడం కూడా సంభవించవచ్చు అలాంటి సమయంలో గెలుపు తన పక్షం చేసుకోవాలంటే వెంగళరెడ్డి పట్ల ప్రజలకు విరక్తి కల్పించాలి. అతడు నీచుడు, కర్కోటకుడు అని పజలు భావించాలి. ఈ పనులు పేరు ప్రతిష్టలతోనూ, డబ్బుతోనూ సాధ్యంకావు. తన కుటుంబ సభ్యులెవరైనా హత్యగావింపబడితే ఆ హత్య చేసింది వెంగళరెడ్డి మనుషులేనని లోకులు నమ్ముతారు. అందుకే కోడల్ని చంపి ఆ నేరం వెంగళరెడ్డి మీద మోపి కార్యాన్ని సాధించాలని రామునాయుడు పథకం ఆలోచించాడు. తండ్రి ఊహ సరియైనదేనని సోమునాయుడు కూడా అభిప్రాయపడ్డాడు. అయితే తెలివితేటల్లో తండ్రిని తలదన్నేవాడు తనయుడు. తన భార్యనుచంపి ఆ నేరం రెడ్డి మీద మోపుతే విజయం తమన్ని వరిస్తుంది అయితే పదవిని తన తండ్రి అంత సులభంగా వదులుకుంటాడా? తనే తిరిగి ప్రెశిడెంటు కావాలనుకుంటే అతని ముఠా అతడ్నే సపోర్టు చేస్తారు. తండ్రి బ్రతికి వుండగా ప్రెశిడెంటు పదవి తనకు దొరుకుతుందన్న నమ్మకం లేదు. పైగా తండ్రి బ్రతికి వుంటే అవసరమైతే తన నెత్తినే ఎసరుపెట్టగల సమర్థుడు. ఇంకా ముందుకి ఆలోచిస్తే తండ్రి బ్రతికి ఉన్నంత కాలం గతంలో తిన్న డబ్బు గురించి విచారణ ఎప్పుడైనా జరిగే అవకాశాలున్నాయి. అతడే లేకుంటే... ఆ దర్యాప్తులు జరగవు. తన ఆస్తిపాస్తులకు ఢోకాలేదు. ముదుసలి తండ్రి, అనురాగాల భార్య వీరిద్దరినీ త్రాసులో తూచి; తండ్రి మరణమే అన్నివిధాల మేలని కొడుకు మరో పై ఎత్తు వేసి, యిటు విజయలక్ష్మిని, అటు రాజ్యలక్ష్మిని నిలుపుకున్నాడు" అని వివరించాడు విక్రమార్కుడు.

* * *

ఈ విధంగా మౌన భంగం కాగానే భేతాళుడు అదృశ్యమై చెట్టు ఎక్కాడు.